# సంసారం సంసారం

జి. సుబ్బలక్ష్మి



ఉదయం ఆరు గంటల సమయం. మంచి నిద్రలోవున్న గోపాలానికి బాబు ఏడుపు విని మెలకువ వచ్చేసింది.

వెంటనే కోపం కూడా వచ్చింది.

"ఏయ్... జానీ... ఎక్కడికెళ్లావే? పిల్లాడేడుస్తుంటే వినపట్టంలా?" అని పడుకున్న చోటినుంచే ఒక్క కేక పెట్టాడు.

"వస్తున్నానండీ... ఒక్క నిముషం. కాఫీ కలుపుకుని వచ్చేస్తున్నా..." ఫిల్టరులో కాఫీపొడి వేసి వేడినీళ్ల పోసి పాలగిన్నెను పొయ్యిమీద పడేస్తున్న జానకి వంటింట్లో నుంచే సమాధానం చెప్పింది.

అసలే నిద్ర చెడిపోయిందని విసుక్కుంటున్న గోపాలానికి భార్యలేచివచ్చి తలకు రాకుండా వున్నచోటినుంచే జవాబు చెప్పడంచూసి మరింత మండిపోయింది. "ముందు వీణ్ని తీసికెళ్లి సముదాయించు... ఛ! కాస్త నిద్రయినా పోనీయరు... తెల్లారి లేచీ లేవగానే ప్రారంభం వెధవ గోల!" అంటూ దుప్పటి మరింతగా లాగి ముసుగెట్టుకున్నాడుగోపాలం.

"ముందు కాఫీ పెట్టనా లేక వాణ్నెత్తుక్కూచోనా? నిద్ర లేచేటప్పటికి కాఫీ రెడీగా లేకపోతే మీరేగా చిందులు తొక్కేది?" అంటూ జానకి పడకగది గుమ్మందాకా వచ్చి బాబును చూసింది. వాడు పక్కమీదే కూర్చుని ఏడుస్తున్నాడు.

"ఒరేయ్, బాబూ... పొద్దున్నే లేవడంతోటే ఏడవడమేనా పని నీకు?" అంటూ బాబునోసారి కసురుకుని మళ్లీ వంటింట్లోకి చేరింది జానకి.

గోపాలం కోపంతో దుప్పటిని ఒక్క తన్ను తన్ని దిగ్గునలేచి బాత్‌రూమ్‌లోకి నడిచాడు.

అతను పళ్లు తోముకుని మొహం కడుక్కుని వచ్చేసరికి కాఫీ కలిపి గ్లాసులోపోసి బాబుకి పాలుపట్టింది జానకి.

గోపాలం కాఫీత్రాగి వరండాలో కుర్చీలో కూర్చుని అప్పుడే వచ్చి పేపరును ఓసారి తిరగేసి టేబుల్‌మీద పడేశాడు.

జానకి వంట పనిలో మునిగిపోయింది.

"జానీ... ఏయ్ జా..." ఉన్నట్టుండి ఒక్క కేక పెట్టాడు గోపాలం. అతని చేతిలో షర్టుంది..

జానకి "వస్తున్నా...వస్తున్నా" అంటూ లోపలినుంచి రాగానే దాన్ని ఆమెకు చూపించి, "చూడు, దీనికింకా బటనే కుట్టలేదు. నిన్ననే కుట్టమన్నానుగా ఎందుకు కుట్టలేదు? ఈ కాస్తపని చెయ్యడానిక్కూడా టైము లేకపోయిందన్నమాట! నేనోపక్క ఊరికే మొత్తుకుంటూంటేనే పని జరిగేది. లేకపోతె నోబడికేర్స్!" అంటూ విసుక్కున్నాడు గోపాలం.

"మొన్నీమధ్యనే కుట్టానుకదండీ దానికి గుండీ? మళ్లీ ఊడిపోయిందా? అయినా ఆ దోబీ మరీ అధ్వాన్నం బాబూ! రేవుకేసిన ప్రతిసారీ గుండీలు ఊడగొట్టి మరీ తెస్తాడు. దానికి నన్నేం చెయ్యమంటారు చెప్పండి?"

"ఐడోంట్ వాంట్ ఎనీ స్టుపిడ్ ఎక్స్‌క్యూజెస్! పొద్దున్నే బట్టలు తీసి పెట్టేటప్పుడే బటన్సన్నీ సరిగ్గా వున్నాయో లేవోనని చూడొద్దూ? ఆఫీసుకెళ్లేటప్పుడు లొందర్లో చొక్కా తొడుక్కుంటె అప్పుడు దానికి గుండీలే వుండవు ... అయినా ఇవాళకాస్త నయమేలే ... ఆఫీసు టైముకు ముందే నాదృష్టి దానిమీద పడింది"

"కాస్త ఆగండి ... ఇప్పుడే క్షణంలో ఆ గుండీ కుట్టిచ్చేస్తా...ఈ మాత్రాని కెందుకలా విసుక్కుంటారు?" అంటూ వెళ్లి చేతులు కడుక్కునివచ్చి సూదీ దారం తీసుకుని గుండీ కుట్టడానికి కూర్చుంది జానకి. బాబు వచ్చి దారంరీలు అందుకుని ఆడుకోవ

డం మొదలెట్టాడు. "దారం తీసుకోకమ్మా బాబు. అంతా చిక్కుపడిపోతుంది." అని వాడి చేతిలోంచి ఉండ లాక్కుని కుట్టడం పూర్తిచేసి లేచింది. వంటింటి కెళదామని వెనక్కి తిరిగేసరికి తన చీర కుచ్చెళ్లు బాబు చేతుల్లో వుండడం కనిపించింది. "చీర వదులు నాన్నా ... అవతల నాకు బోలెడంత పనుంది." అంటూ చీర విడిపించుకుని లోపలికెళ్లిపోయింది జానకి. తల్లి తననెత్తుకోలేదన్న కోపంతో బాబు మళ్లీ ఏడవ సాగాడు.

"పాలు తాగడమయింది, అన్నీ అయ్యాయి ఇంకా ఏడు పెందుకురా? కాసేపు హాయిగా ఆడుకోకూడదూ?" అని లోపలినుంచే వాడి మీద కేకలేసింది జానకి.

గోపాలం గడ్డంచేసుకోవడానికి కూర్చోగానే బాబుమోకాళ్లతో పాకుతూ అతని దగ్గరికెళ్లి ఆ పరికరాలన్నీ లాగడం మొదలెట్టాడు.

"ఏయ్ .. ఏ చేస్తున్నావే? త్వరగా ఇలారా. వీడుమాడు అన్నీ ఎలా లాగేస్తున్నాడో? కాస్త ఇటువైపు తీసుకెళ్ళు." అని విసుగుదలతో గట్టిగా అరచి చెప్పాడు గోపాలం.

జానకి చేస్తున్న పనినలాగే వదిలేసి పరుగెత్తుకు వచ్చింది. "ఏంపిల్లలో పాడు!

## సంసారం—సంసారం

నన్ను చంపుకుతినడానికే పుట్టారు" అంటూ బాబును దూరంగా కూర్చోపెట్టి కాసిని బొమ్మలు వాడిముందు పడేసి లోపలికి వెళ్లింది.

పదిపదిహేను నిముషాలైనా గడిచాయో లేదో అంతలోనే గోపాలం మళ్లీ అరిచాడు. "జానీ ... జానీ ... నీళ్లు కాగాయిటే? ఇవ్వాళ స్నానంచేసే ప్రాప్తమేమైనా వుందా? లేక అలాగే ఆఫీసు కెళ్లమంటావా?"

"నీళ్లు ఇందాకే కాగాయండీ, తువాలు కూడా బాత్‌రూంలోనే రెడీగా వుంచాను. ఇక మీదే ఆలస్యం."


వంటింట్లోంచే వచ్చింది సమాధానం.

గోపాలం త్వరత్వరగా స్నానం చేసివచ్చి భోజనానికి కూర్చున్నాడు.

"త్వరగా వడ్డిస్తారా జానకీదేవిగారూ? ఆలస్యమయిపోయింది. నిన్నకూడా తొమ్మిది గంటల బస్సు అందనేలేదు. ఈరోజయినా కాస్త త్వరగా వెళతా...అదిసరేగాని ఈపూట ఏం వండావ్? వంకాయకూర, పప్పుచారు, అవేనా? అదికాదే ముద్దూ, ఒకే రకం వంటలు చేసేబదులు కాస్త మార్చి మార్చి కొత్త వంటలు చెయ్యకూడదూ? మొన్న ఆ సావిత్రమ్మగారింట్లో భోజనం ఎలావుందో తెలుసా? అబ్బ! తల్చుకుంటేనే నోరూరుతోంది." గోపాలం నాలుక చప్పరించాడు.

"అయితే రోజూ అక్కడికే వెళ్లండి భోజనానికి ... అది కాదండీ, ఎప్పుడో ఏ పదిహేను ఇరవై రోజులకో ఓసారి వంకాయకూర చేస్తే దాన్నే పట్టుకుని అలా దెప్పిపొడుస్తారేమిటి మీరు? రోజూ చేసే వంటలన్నీ ఎందుకు మరచిపోతూంటారు? పోనీ ఒక్కరోజయినా బజారుకెళ్లి కూరలు తెచ్చారా ఎప్పుడైనా? పొరపాటున ఏనాడైనా మిమ్మల్ని కూరలు తెమ్మని చెబితే వెంటనే ఇంతెత్తున లేస్తారు. 'దటీజ్ నాట్ మై డిపార్ట్‌మెంట్!' అంటూ నామీద విరుచుకు పడతారు."


భోజనం చేస్తున్న గోపాలం ఉన్నట్టుండి గుర్తుకు తెచ్చుకుని "అన్నట్టు పెద్దాడు ఎక్కడా చదువుకున్నట్టే కనబడలేదే? పొద్దున్నే లేచి ఆటలకెళ్లిపోయాడు కాబోలు! అయినా రోజూ వాణ్ని కూర్చోపెట్టి ఓగంటసేపయినా చదివించ వెందుకని? మనం బాగా నేర్పితేకదా వాడు నేర్చుకునేది? వాడు సమంగా చదువుకోకుండా ఫెయిలయితే

కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!

మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!

'కాంటాక్ట్ లెన్స్'లను వాడండి



ఈ 'కాంటాక్ట్ లెన్స్'లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు ఆపరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, అనిసికోనియా, పాలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి.

'కాంటాక్ట్ లెన్స్'లను మీ కంటి పాపలకు మీకుమీరే బహుసులభంగా పెట్టుకొనవచ్చును... తీసివేసికొనవచ్చును - కొద్దిదినముల అభ్యాసంతో. మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్'లు ఇతరులకు అగుపించవు. కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును వుండదు.

మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు: ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరేటరీ
4/1, ఆండర్సన్ రోడ్,
మద్రాసు - 600 006

ఫోన్: 87865

ఆ అవమానం ఎవరికి ? మనకేగా ?"

"అయ్యోరామ! వాణ్ని చదివించేసరికి నా ప్రాణం పోతుంది. మీరటు వెళ్లగానే ఇంట్లో ఇహ వాడిదే రాజ్యం !"

## సంసారం—సంసారం

గోపాలం లేచి బట్టలు వేసుకున్నాడు. "సర్లే, నేనిహ వెళ్తా...ఇవ్వాళ మరవకుండా మా అక్కయ్యకీ, మీ ముద్దుల చెల్లికీ ఉత్త

రాలు వ్రాసిపడేయ్. తెలిసిందా ? దట్ డిపార్ట్మెంట్ ఈజ్ విత్‌యూ, ఇఫ్‌యూ రిమెంబర్...అయ్యో! చెప్పడమే మరిచాను. నా పైజామా ఈరోజు కుట్టేయి. ఇంట్లో




CMTB-16-203R TL

మిషీను పెట్టుకుని ఆ బ్లైజరుకెందుకు డబ్బు తగలెయ్యడం ?...ఆఁ ... సాయంత్రం మర్చిపోకుండా డాక్టరు దగ్గరికెళ్లి బాబుకు టానిక్కు వ్రాయించుకురా ... ఇహ నే వెళ్తొస్తా." అంటూ గబగబా వెళ్లి పోయాడు గోపాలం.

అతను వెళ్లినవైపే చూస్తూ ఒక్క నిట్టూర్పు విడిచి లోపలికి వచ్చింది జానకి.

"రమేశ్, ఇలా రావాన్నా, ఆ ఇంగ్లీషు పుస్తకం ఇలా పట్రా, నీ చదువు గురించి నీకు బెంగ లేకపోయినా నాకుంది. త్వరగారా ...పెంకితనం చెయ్యకు." అంటూ కొడుక్కి పాఠం చెప్పడానికి సిద్ధంగా కూర్చుంది జానకి.

"అమ్మా, ముందు లెక్కలు చేస్తానమ్మా. నాకా పాడు ఇంగ్లీషంటేనే బోరు. పోని డ్రాయింగ్ వేయనా లేకపోతే ?"

ఎలాగయినా ఇంగ్లీషు పాఠం నుంచి తప్పించుకుంటే చాలని ఏదేదో ఉపాయాలు ఆలోచిస్తూనే రమేశ్‌ని చూస్తూంటె జానకికి చాలా కోపం వచ్చింది.

"చాల్లేరా నీ దొంగవేషాలు ... నోరు మూసుక్కూమని పాఠం నేర్చుకో. ఆ తరువాత స్కూలుకి టైమయిందంటూ గంతులేస్తావు. మీ నాన్నకయితే అసలు తీరికే వుండదాయె ... అందుకని ఇది కూడా నా డిపార్ట్‌మెంటేనని ఆయనేమో తేలిగ్గా తేల్చేశారుగాని నువ్వుమాత్రం రానేరావు ... ఏమోనాయనా, మా చిన్నప్పుడు ఒక్కరోజు కూడా ఎవరూ మాకు చదువుకోమని చెప్పే అవసరమే లేకపోయేది. మా అంతట మేమే చదువుకునేవాళ్లం..." అంటూ బలవంతంతో వాణ్ని చదవడానికి కూర్చోపెట్టుకుంది.

ఒక్క పాఠం చదివేసరికే విసుగుపుట్టింది రమేశ్‌కు. "ఇంకచాలు. ఇహ వడ్డించమ్మా... స్కూలుకు టైమయిపోతుంది..." అంటూ పుస్తకాలన్నీ సంచీలో కుక్కాడు. "పద" అని తనూలేచి వంటింట్లోకి నడిచింది జానకి

భోజనం చేస్తూండగానే రమేశ్ "అమ్మా టిఫిన్ బాక్సులో అస్తమానం ఆ రొట్టెలే పెట్టకమ్మా నేను తినలేను. రోజూ ఏదైనా కొత్త కొత్త టిఫిను చేసిపెట్టు నాకు." అన్నాడు.

"విసుగెందుకురా? రోజుకో కూర పెడుతున్నానుగా రొట్టెల్లో నంజుకోడానికి? బాగానే వుందిలే ఇప్పటుంచీ అన్నీ మీ నాన్న బుద్ధులే వచ్చాయా నీక్కూడా? సాయంకాలంపూట రోజూ రకరకాల టిఫిన్లు చేస్తూనే వున్నానుగా. ఇంకా పొద్దున కూడా ఎక్కడ చేస్తూ కూర్చోను?... ఊఁ... పద పద త్వరగా చెయ్యి కడుక్కుని స్కూల్‌డ్రస్ వేసుకో... అబ్బబ్బ! ఈ బూట్లు ఎందుకిలా మట్టికొట్టుకు పోతాయిరా రోజూ? ఎక్కడ మట్టిలో ఆడివస్తావో ఏం పాడో!" కొడుకు బయలుదేరేవరకూ అలా చెబుతూనే వుంది జానకి. అయితె రమేశ్ మాత్రం అవేమీ చెవిన వేసుకోకుండా.

"అమ్మా... వస్తా టాటా...సాయంత్రం నేను వచ్చేసరికి ఏదైనా స్వీట్‌చేసి వుంచాలి" అని గట్టిగా కేకేసి చెప్పి స్కూలుకు వెళ్ళి పోయాడు.

రమేశ్ అటు వెళ్ళిపోగానే జానకి బాబుకి నీళ్లుపోసి అన్నం తినిపించింది. వంటింట్లో మిగిలిన పనులన్నీ పూర్తిచేసుకుని భోజనం చేసేటప్పటికి పన్నెండు గంటలైంది.

భోజనం పూర్తి కాగానే వుత్తరాలు వ్రాయడానికి కూర్చుంది జానకి. సరిగ్గా అదే సమయానికి పనిమనిషి వచ్చింది. ఒక ఉత్తరం వ్రాసేసరికి అది అంట్లు తోమేసి లోపలికి వచ్చి "అమ్మగారూ" అని పిలిచింది. దానికి ఇల్లూడవమని చీపురు పడేసి, మాసిన బట్టలన్నీ పోగుచేసి వేసేసరికి బాబు లేచాడు.


'ఇహ ఇవ్వాళ చెల్లాయికి ఉత్తరం వ్రాసినట్టే!' అనుకుంటూ వెళ్లి వాణ్నెత్తుకుంది జానకి. పాపం అదేమనుకుంటోందో ఏమో! వారం రోజుల నుంచీ తన ఉత్తరం కోసం ఎదురుచూస్తూ వుంటుందికూడా! ఏం చేయడం ? తనకు తీరికుంటేగా ?... ఇప్పుడు ఏదైనా టిఫిన్‌చేసి వుండాలి. లేకపోతే రమేశ్ వచ్చి నానాగొడవా చేస్తాడు. ఆలోచిస్తూ వెళ్లి బాబు చేతికొక బిస్కెట్టు ఇచ్చి కూర్చోపెట్టి వంటింట్లోకి వెళ్లి స్టౌ అంటించేటప్పటికే రమేశ్ స్కూలునుంచి రానేవచ్చాడు. కాఫీకి నీళ్లు పడేసి ఇవతలికి వచ్చిన జానకిదృష్టి రమేష్ లాగూమీద పడింది.

"ఏమిట్రా రమేష్, కొత్తలాగూ నవ్పుడే చింపుకొచ్చావే...? అలా ఎలా చిరిగిందిరా అది ?" అంటూ రెండు కేకలేసి వాణ్ని బట్టలు మార్చుకోమని చెప్పి లోపలికి వెళ్లింది.

తల్లి చెప్పిన మాటలేవీ రమేష్ చెవికెక్క లేదు. వాడికిప్పుడున్న ఆలోచనల్లా ఒక్కటే, అమ్మ ఏం టిఫిను చేసిందోనని! "అమ్మా, టిఫిన్..." అంటూ వంటింట్లోకెళ్లి కూర్చున్నాడు. తను ఉదయం చెప్పివెళ్లినా తల్లి స్వీటు చెయ్యకపోవడం చూసి కోపంతో లేచి బయటికి వచ్చి నిలబడిపోయాడు. జానకి మంచిమాటలతో వాణ్ని బుజ్జగించి, బ్రెడ్డు, బిస్కెట్లు కాఫీ ఇచ్చి ఆడుకోడానికి పంపించింది.

అక్కడా ఇక్కడా పడివున్న బట్టలన్నీ తీసి సర్ది పెడుతూండగా జానకికి బ్లైజాయావాట గుర్తుకొచ్చింది. వెంటనే బీరువాలోంచి బట్టతీసి కత్తిరించి మిషన్‌మీద కూర్చుంది.

ఆమె అది కుట్టడం పూర్తిచేసి మిషను మీదనుంచి లేవడం, గోపాలం ఆఫీసునుంచి



40సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ రావు రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544







ఎల్లప్పుడు ఇ & బి బ్రాండ్
లుంగీలనే వాడండి
బయటి వూళ్ళ ఆర్డర్లును
వెంటనే గమనించబడును.
తయారు చేయువారు :
జెమినీ లుంగీ కంపెనీ,
1/15, రామస్వామి వీధి, మద్రాసు—1
SWASTIK

# సంసారం–సంసారం

రావడం ఒక్కసారే జరిగింది. ఇంట్లోకి వస్తూనే "వేడివేడిగా కాఫీ చుక్కేమయినా దొరుకుతుందా ఈ ఇంట్లో? అంటూనే వచ్చాడు. భార్య ఇంకా అప్పుడే మిషినుమీద నుంచి లేచిరావడం చూసి అతని మొహంలో చిరాకు స్పష్టంగా కనిపించింది.

"ఇంకా ఇప్పుడు కుడుతున్నావా? పగలంతా ఏం చేశావు?" అంటూ బట్టలు మార్చుకుని బాత్‌రూమ్‌లోకి నడిచాడు.

జానకి మాట్లాడకుండా లేచివెళ్ళి కాఫీ కలపసాగింది.

మొహం తుడుచుకుంటూ లోపలికి వచ్చిన గోపాలం "టిఫినేమయినా ఏడిపిందా లేదా? అయినా నీకేం చెయ్యడం వచ్చుని? పోని ఆ వంటల పుస్తకంలోనైనా చూసుకుని ఏదైనా కొత్తరకం టిఫిను చేయకూడదూ? అందులో బోలెడు రకాలున్నాయి తెలుసా?" అన్నాడు.

"ఈ రోజు టిఫిన్ చేయడం కుదర లేదండీ... కాస్త ఇవ్వాళ్టికి ఏ బ్రెడ్డో లేక బిస్కట్లో తీసుకుని కాఫీ త్రాగేయండి. రేపు చక్కగా ఆవడలు వేసిపెడతాను గాని." మృదువుగా మెల్లగా అంది జానకి.

"కాదూ మరి? పాపం! టిఫీను చెయ్యడానికి నీ కెక్కడ కుదురుతుంది చెప్పు? మేమంటే ఉదయం తొమ్మిది నుంచి సాయంకాలం ఆరింటివరకూ బయట చాకిరీ చెయ్యాలి... కాని మీకలా కాదే! వంట చెయ్యటం ఒక్కటి తప్పించి మరేం పని వుంటుంది మీకు?" వెక్కిరింతగా అన్నాడు గోపాలం.

"చాల్లెండి... ఎందుకిలా వెక్కిరిస్తారు? ఏ రోజయినా ఆఫీసునుంచి రాగానే నవ్వు మొహంతో మాట్లాడారా అసలు? ఎప్పుడూ చిర్రు బుర్రులాడ్డం ఒక్కటే తెలుసు మీకు. అస్తమానం ఏదో ఒక తప్పు కనిపెట్టడం, దేనికోదానికి సాధించడం — ఇదేపని" అంది. జానకి. ఆమె మొహం అప్పటికే ఎర్రబడింది.

"పోన్లే. ఈ మాత్రానికి ఏడుపు మొహం పెట్టకు. ఏదుంటె అదే పెట్టు, తిని అవతలికి పోతా" అనేసి జానకి అందించిన వెన్నరాసిన బ్రెడ్డు ముక్కలు తిని కాఫీ త్రాగి వంటింట్లోనుంచి ఇవతలికివచ్చాడు గోపాలం. "నేనలా వెళ్ళొస్తా... ఎనిమిదిన్నర కొస్తే చాలుగా? అప్పటికి వంటవుతుందా లేక మరి కాస్త ఆలస్యంగా రానా?" అంటూనే తల దువ్వుకుని డ్రెస్ మార్చుకున్నాడు గోపాలం.

"ఎప్పుడైనా రండి. మీ ఇష్టం. నేనయితే ఇప్పుడే వంట మొదలెట్టేస్తున్నా. ఆలస్యమయితే ఆనక మీతో తిట్లెవరు తింటారు బాబూ!" అంది జానకి.

అంతలో బయటనుంచి పరుగెత్తుకొచ్చిన రమేశ్ తండ్రిదగ్గరికొచ్చి నిలబడి "నాన్నా, నాకింకా రెండుపుస్తకాలు కావాలి నాన్నా..." అంటూ ఇంకా ఏమో చెప్పబోతుండగానే గోపాలం అడ్డుపడి, "అవన్నీ నాకెందుకు చెబుతున్నావురా? మీ అమ్మతో చెప్పు, పగలంతా ఇంట్లో కూర్చుని ఏంచేస్తుంది. వెళ్ళి పట్టుకొస్తుందిలే." అని బయటి కెళ్ళిపోయాడు.

జానకి మౌనంగా వంటింటివేపు నడిచింది

రాత్రి తొమ్మిది గంటలకు ఇంటికొచ్చిన గోపాలం ఇల్లంతా నిశ్శబ్దంగా వుండడం చూసి, "పిల్లలంతా పడుకున్నారా?" అని అడిగాడు.

"ఇప్పటికి పడుకున్నారు బాబూ! ఇంతవరకూ ఏ మల్లరి చేశారనుకున్నారు అబ్బబ్బ! నాకయితె తల దిమ్మెక్కిపోయిందనుకోండి." అంది జానకి.

"పోన్లెద్దూ... చిన్నపిల్లలు. ఇప్పుడు అల్లరి చెయ్యకపోతే పెద్దవాళ్ళయ్యాక చేస్తారేమిటి?" అని భార్యను అనునయించాడు గోపాలం.

'ఆహా! మీ రేనా ఇలా మాట్లాడుతూంట? నాకు చాలా ఆశ్చర్యంగా వుందండీ. పోన్లెండి ఆ గొడవకేంగాని ముందు కాళ్ళూ చేతులూ కడుక్కుని భోజనానికి లేవండి. అంతలో నేను వేడివేడిగా రెండు చపాతీలు చేసేస్తా. ముందే చేసి వుంచుదామంటె 'అయిసులో పెట్టావా' అని వెక్కిరిస్తారు మీరు" అంటూనే లోపలికి వెళ్ళి స్టౌవెలిగించింది జానకి.

"ఏమిటి? నే నొక్కణ్నే కూర్చోవాలా భోజనానికి? ఆహాఁ! అలా వీల్లేదు. నాలుగు చపాతీలూ చేసెయ్యి. తరువాత ఇద్దరం ఒక్కసారే కూర్చుందాం భోజనానికి, పోని ఇంకోపని చేద్దామా? నువ్వు ఒత్తిపెట్టు, నేను కాల్చేస్తాను" అంటూ గోపాలం లుంగీని పైకెత్తి కట్టుకుంటూ వంటింట్లోకి వచ్చాడు.

"చాలు చాల్లెండి...లేనిపోని అలవాట్లన్నీ చెయకండి నాకు. మీరెళ్లి కాళ్లు కడుక్కొచ్చేలోగా నేనన్నీ రెడీ చేసేస్తాను." అంటూ త్వరత్వరగా చపాతీలు చెయ్యసాగింది జానకి. రాత్రిపూట చపాతీలు లేకపోతే గోపాలం భోజనం చెయ్యలేడని ఆమెకు బాగా తెలుసు.

గోపాలం భోజనానికి కూర్చున్నాడు. "కూర చాలా బాగుంది జానీ—అయినా నీలా వంట ఎవ్వరూ చెయ్యలేరనుకో" అన్నాడు.

"ఓహో! ఈ రోజేమిటో పొగిడేస్తున్నారే...ఏమిటి సంగతి?" నవ్వుతూ అంది జానకి.

"పొగడ్డంకాదు జానీ, నిజంగానే అంటున్నా. నువ్వు చేసిన వంటకు వంకపెట్టగలరా ఎవరైనా? ఒకవేళ ఎవడైనా వంకపెట్టాడనుకో ... వాణ్ని నాముందుకు లాక్కురా ... బ్రింగ్ దట్ ఫెలో ఇన్ ఫ్రంట్ ఆఫ్ మి ... వాడి పని పడతా" ఎడంచేత్తో కుడిభుజం చరుచుకుంటూ వీరుడిలా అన్నాడు గోపాలం.

"ఇహ చాలించండి, మరీ ఎక్కువయిపోయింది పొగడ్త" అంది జానకి. సిగ్గుతో ఆమె మొహం ఎర్రబడింది.

భోజనాలు పూర్తయ్యాయి.


"జానీ, ఇవన్నీ ఇలా వుండనిద్దూ ... పొద్దున శుభ్రం చేసుకోవచ్చు. యూ మస్ట్ రిలాక్స్ నౌ, ఆఫ్టర్ వర్కింగ్ సో హార్డ్!" అని గోపాలం భార్యవైపు ప్రేమగా చూశాడు.

"ఛీ! వద్దు బాబూ...గలీజు! వంటిల్లిలా వుంటె నాకసలు నిద్రేపట్టదు. మీరెళ్లండి, నేనివన్నీ తీసేసి వచ్చేస్తా" కొంగు నడుము చుట్టూ బిగించి ఒక్కొక్కటిగా అన్నీ తీయసాగింది జానకి.

"వద్దోయ్, నామాటవిను. నీకూ చాలా అలసటగానె వుంటుంది నాకు తెలుసు. నిజంగా యూ హావ్ సో మచ్ వర్క్ ఇన్ దిస్ హౌస్. పాపం నీకసలు కాస్త కూడా రెస్టనేదే వుండదుకదూ?"

జానకికి అతని మాటలు వింటుంటె లోలోపల నవ్వొస్తోందిగాని, పైకి కనబడనీయకుండా "అబ్బే, అలా ఏంలేదండీ, ఇంకా మీకే విశ్రాంతి వుండదు పాపం! పగలంతా ఆఫీసులో పనిచేసి వస్తారు... ఇంటికివస్తే పిల్లలగోల" అంది.

"పిచ్చిదానా ఇంకా నేనే నిన్నెప్పుడూ




రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం !



స్త్రప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.




తిడుతూంటాను. నువ్వు మంచిదానివి కాబట్టి అన్నీ భరిస్తున్నావు ... అదే మరొకరైతేనా ఎంత పోట్లాడేవారో నాతో? మనకు పెళ్లయి పదేళ్లయిపోయినా నువ్వు మాత్రం అప్పట్లాగే వున్నావు సుమా! కోపం, తాపం, విసుగు, చిరాకు ఏమీ లేదునీలో. నిజంగా యూ ఆర్ ఏ స్వీట్ డార్లింగ్!''

''ఓహోహోహో! ఏమిటండోయ్ ఇవ్వాళ మరీ అంతగా పొగిడేస్తున్నారు? ఆడవాళ్ల నొచ్చే పొగడకూడదండీ ... పొగిడితే నెత్తికెక్కి కూర్చుంటారట. అందుకని మీరిప్పుడు పొగడ్డం ఆపేసి వెళ్లి పడుకోండి.'' నవ్వాపు కుంటూ అంది జానకి. భర్త తననలా పొగడడానికి కారణమేమిటో ఆమెకు బాగా తెలుసు. అయినా ఏమెరగనట్టు నటిస్తోంది.

''పాపం నువ్వొక్కదానివే ఇక్కడ కష్టపడుతూంటె నేవెళ్లి హాయిగా పడుకోవడమా? రామ రామ!'' అంటూ భార్య వెనకాలే తిరగసాగాడు గోపాలం.

* * *

మళ్ళీ తెల్లవారింది. బాబు ఏడుపు విని గోపాలానికి మెలుకువ వచ్చేసింది. ఒళ్లు మరచి నిద్రిస్తూన్న భార్యను తట్టి లేపుతూ ''ఏయ్... జానీ... లేవవే... బాబు ఏడుస్తున్నాడు చూడు! అబ్బబ్బ! ఏం గోలో పాడు. హాయిగా కాస్త నిద్దరయినా పోనీరు...'' అంటూ మళ్లా దండకం ప్రారంభించాడు గోపాలం.

జానకి లేచి కూర్చుని బాబును ఒళ్లో పడుకోబెట్టుకుంది. గోపాలం మళ్లీ ముసుగు తన్ని అటు తిరిగి పడుకున్నాడు. బాబుని జోకొడుతూ కూర్చున్న జానకి దృష్టి భర్త వైపుకు మరలింది.

రాత్రి అంత ఆప్యాయంగా మాట్లాడిన మనిషి ఈయనేనా? అనిపించిందామెకు!? బహుశా మగజాతి... ... ...

# వారఫలం

—మహేష్

## 17-10-1975 శుక్రవారం మొదలు 23-10-1975 గురువారం వరకు

**మేషం :—** చేజిక్కిన అవకాశాలు కూడా జారి పోవచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

**వృషభం :—** వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసినడబ్బు అందుతుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**మిధునం:—** అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**కర్కాటకం:—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుప గలరు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

**సింహం :—** మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

